ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

- అబద్ధాలతో కాలం గడుపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, మే 7: అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఐదు నెలల పాలనలో ప్రజల విశ్వాసం కోల్పోయిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారితో కలిసి పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. అన్ని సర్వేలు బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో అమలు కాని హామీలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఎర్ర బెల్లి కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, పట్టణ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అవకాశవాది కడియం శ్రీహరి

- దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

చిల్పూరు, మే 7 : అవకాశవాద రాజకీయాలకు కేరాఫ్ అయిన కడియం శ్రీహరికి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలువాలని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సవాల్ విసిరారు. కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరడాన్ని ప్రజలు సహించడంలేదన్నారు. మంగళవారం మండలంలోని వెంకటేశ్వరపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశాలి కులంలో పుట్టిన కటియం శ్రీహరి తాను బైండ్ల కులానికి చెందిన వాడినని చెబుతూ ఎస్సీ సర్టిఫికెట్‌తో మూడు దశాబ్దాలుగా రాజకీయ పదవులు అనుభవిస్తున్నాడని విమర్శించారు. తద్వారా ప్రభుత్వాన్ని, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఎంపీగా, ఉపముఖ్యమంత్రిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పదవులు అనుభవించిన శ్రీహరి స్వార్థ రాజకీయాలతో కాంగ్రెస్‌లో చేరారని ఎద్దేవా చేశారు. అధికార పార్టీ నుంచి తన కూతురు కావ్యకు టికెట్ తెప్పించుకుని ఎంపీ అభ్యర్థిగా బరిలో దింపారని ఆయన విమర్శించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీని కాపాడుతున్న సింగపురం ఇందిరను అసెంబ్లీ ఎన్నికలకు ముందు దూషించిన కడియం శ్రీహరి నేడు తన కూతురును గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మరోమారు మోసం చేసేందుకు యత్నిస్తున్నందున కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి, బీఆర్ఎస్‌ను గెలిపించాలని రాజయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, చిల్పూరు మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాలోత్ రమేశ్‌నాయక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రంగు హరీశ్, యూత్ నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, వెంకటేశ్వరపల్లి మాజీ సర్పంచ్ తోకల దివాకర్‌రెడ్డి, ఎడ్ల రాజేశ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రం తనిఖీ

జనగామ చౌరస్తా, మే 7 : జనగామలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని మంగళవారం జిల్లా సహాయ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తనిఖీ చేశారు. ఓటరు హెల్ప్ డెస్క్ పనితీరు, రిజిస్టర్లను పరిశీలించారు. పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కలిగిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటర్లకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో కొమురయ్య, నోడల్ అధికారి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ

కో-ఆర్డినేటర్‌గా వినోద్

స్టేషన్ ఘన్‌పూర్, మే 7 : మండలంలోని చాగల్లుకు చెందిన చేపూరి వినోద్‌ను కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ కో-ఆర్డినేటర్‌గా నియమించారు. టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న చేపూరి వినోద్‌కుమార్‌తోపాటు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్‌ను పార్లమెంట్ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ కోఆర్డినేటర్లుగా నియమించారు. తనకు పదవి వచ్చేలా సహకరించిన వారికి వినోద్ కృతజ్ఞతలు తెలిపారు.

Form C-1

(For Candidate publish in Newspapers, TV.)

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate**: MALOTH KAVITHA, W/o Bhadrunayak, Aged 44 Years, Resident of H.No.6-1-94/6/D, Kondapally Gopal Rao Nagar, Kankar Boad, Mahabubabad Town, Mahabubabad District, Telangana- 506101.**

Name of political party **: BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election **: General Elections to House of People - 2024.**

Name of Constituency **:16-MAHABUBABAD (ST)**

PARLIAMENTARY CONSTITUENCY, TELANGANA

I, **MALOTH KAVITHA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

SI No.	(A) Pending cases			
	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1)	CC NO.23/2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL	FIR NO.121 OF 2014, Police station: BODRAI GOLLAGUDEM, GUDUR, MAHABUBABAD DIST.	Case is under investigation.	U/S.171(e)(f) 188 R/w. 34 IPC Sec. 127(a) RP Act. It is alleged that the candidate distributed money to voters and violated Model Code of conduct.
2)	Not Applicable	FIR NO.53 OF 2024 Police Station:DUMMUGUDEM, BHADRADI KOTHAGUDEM DISTRICT	Case is under investigation.	U/S.188,171(C) Of IPC. It is alleged that the candidate attended a meeting without prior permission and violated Model Code of conduct.

(B) Details about cases of conviction for criminal offences

SI No.	Name of Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-
2	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-

Sd/-
MALOTH KAVITHA

బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- సుధీర్‌కుమార్, క్యామ మల్లేశానికి ఘన విజయం చేకూర్చాలి
- ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు

స్టేషన్‌ఘన్‌పూర్ : పామునూర్‌లో ఉపాధిహామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, మే 7 : వరంగల్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంతోపాటు, పామునూర్, నమిలిగొండ, మీదికొండ, శివునిపల్లిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను నెరవేర్చలేదని నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

చిల్పూరులో..

చిల్పూరు : వరంగల్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు ఖాయమైందని మాజీ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు, మంగళవారం మండలంలోని శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, మల్కాపూర్, వెంకటాద్రిపేట, వెంకటేశ్వరపల్లి, తీగలతండా, రాజవరం, చిన్నపెండ్యాల, చిల్పూరులో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, చిల్పూరు మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, యూత్ నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకటి రవీందర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మాలోత్ రమేశ్‌నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ రంగు హరీశ్, గ్రామ శాఖల అధ్యక్షులు గాలి ప్రవీణ్, మాధవరెడ్డి, రచ్చ రవీందర్, గుంటి భీములు, ఎండీ యాకూబ్‌పాషా, తీగల సాంబరాజు, మాజీ సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, తోకల దివాకర్‌రెడ్డి, లోడం రజితారవీందర్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలంలోని నీర్మాల, కొత్తవాడ, మన్‌పహాడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, చింత రవి నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎడమ నర్సింహారెడ్డి, కారుపోతుల భిక్షపతి, లొడంగి వెంకన్న, కుతాటి నర్సింహులు, వర్రె మధు, దయాకర్‌రెడ్డి, చంద్రమౌళి, విద్యాసాగర్, తోటకూరి కిష్టయ్య, దశరథ, ఆలకుంట్ల యాదగిరి పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని గోవర్ధనగిరిలో జనగామ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, రఘునాథపల్లిలో గూడ కిరణ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమం లో నాయకులు దొనికెల రమాదేవి, గ్రామ అధ్యక్షులు తోటకూర సదానందం, ద్యావర యాకయ్య, ఇమ్మడిశెట్టి రఘురాం, మల్కపురం అన్వేశ్, కడారి శ్రీనివాస్, కొలుపుల రాజు, అక్రం పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : భువనగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు పాశం రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెంబర్తిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.

జనగామ టౌన్‌లో..

జనగామ చౌరస్తా : మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, కౌన్సిలర్లు బండ పద్మా యాదగిరిరెడ్డి, వాంకుడోత్ అనిత, గుర్రం భూలక్ష్మి నాగరాజు, దేవరాయ నాగరాజు, కర్రె శ్రీనివాస్, ముస్త్యాల దయాకర్, సమద్, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, మాజీ కౌన్సిలర్ గజ్జెల నర్సిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు పసుల ఏబేల్, పానుగంటి ప్రవీణ్ కుమార్, తిప్పారపు విజయ్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, కన్నారపు వంశీకృష్ణ, పూస రాజు, రమేశ్ పాల్గొన్నారు.

దేవరుప్పుల : నీర్మాలలో ప్రచారంలో నాయకులు

రఘునాథపల్లి : పొట్టిగుబ్బడితండాలో ప్రచారం..

పెంబర్తిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

జనగామలో ప్రచారం చేస్తున్న పోకల జమున

నేడు మాజీ ఎమ్మెల్యే రాజయ్య పర్యటన

లింగాలఘనపురం, మే 7 : స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన చేశారు. నాగారం, మంథోనిగూడెం, మాణిక్యపురం, కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడవెల్లి, బండ్లగూడెం, లింగాలఘనపురం గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ ప్రచారం చేస్తారని శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

జనగామ చౌరస్తా, మే 7 : ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని స్వీప్ జిల్లా నోడల్ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమ ప్రాధాన్యత కలిగిన ఓటు హక్కును కల్పించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా ఓటర్లు కృషి చేయాలని సూచించారు.

నేడు ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

లింగాలఘనపురం, మే 7 : ఉపాధిహామీ పనులపై బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఏపీవో భిక్షపతి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో 1ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు రూ.2.66కోట్లతో చేపట్టిన పనులపై తనిఖీ చేపడుతున్నామన్నారు. ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి డీఆర్డీవో మొగులప్ప, ఎంపీడీవో జలంధర్‌రెడ్డి, సామాజిక తనిఖీ ఆడిటర్లు హాజరవుతున్నట్లు వివరించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి : కలెక్టర్

విద్యార్థులతో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 7 : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బా షా పిలుపునిచ్చారు. ఇటీవల టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు నాలుగో స్థానం రావడం గర్వకారణమన్నారు. జిల్లాలోని 38పాఠశాలలకు చెందిన విద్యార్థులు 10/10జీపీఏ సాధించగా, 78పాఠశాలల్లో వందశాతం ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. జిల్లాను అగ్రభాగాన నిలిపిన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, నోడల్ అధికారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీఈవో కే రాము, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దయానంద రాణి, డీఏవో వినోద్ కుమార్, డీటీడీవో ప్రేమకళ పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయానికి విరాళం

లింగాలఘనపురం, మే 7 : మండల కేంద్రంలో నిర్మించనున్న వీరభద్రస్వామి ఆలయానికి ఓ భక్తుడు విరాళమిచ్చారు. హైదరాబాద్‌కు చెందిన బండి ఉషశ్రీ-రాజనరసింహ ఆలయ నిర్మాణానికి తనవంతు సాయంగా మండల కేంద్రానికి చెందిన చెన్నూరి మల్లేశం ద్వారా రూ.5వేలు విరాళాన్ని మంగళవారం ఆలయ కమిటీ కన్వీనర్ బండ్ల సత్తయ్యకు అందించారు.

మెరుగైన వైద్యసేవలందించాలి

బచ్చన్నపేట, మే 7 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ప్రైవేటుకు దీటుగా డాక్టర్లు, సిబ్బంది సేవలందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని ఆయన కోరారు. విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, డాక్టర్లు సృజన, జంగమ్మ, రూపాదేవి పాల్గొన్నారు.

సోమేశ్వరాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పూజలు

పూజలు చేస్తున్న రోహిత్‌సింగ్

పాలకుర్తి, మే 7: మండల కేంద్రంలోని స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో మంగళవారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాన్ని రోహిత్‌సింగ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పోచన్నపేట కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం రాశులు

జనగామ మండలం పెద్దరాంచర్లలో నేలకూలిన విద్యుత్ స్తంభాలు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో కురుస్తున్న వర్షం

అకాల వర్షం.. అపార నష్టం

- ఈదురు గాలులతో విరిగిన విద్యుత్ స్తంభాలు
- పలుచోట్ల దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లు
- మామిడి తోటల్లో రాలిన కాయలు
- రహదారులపై పలు చోట్ల కూలిన చెట్లు
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం రాశులు

రఘునాథపల్లి మండలం కోమల్లలో కూలిన విద్యుత్ స్తంభాలు

జనగామ, నమస్తే తెలంగాణ/జనగామ చౌరస్తా/జనగామ రూరల్/బచ్చన్నపేట/స్టేషన్‌ఘన్‌పూర్, మే 7 : ఈదురు గాలులు.. ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం జిల్లాలో అపార నష్టాన్ని కలిగించింది. మంగళవారం సాయంత్రం జనగామ పట్టణం సహా మండలంలో, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాల్లో వడగండ్ల వాన కురిసింది. పలు గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. కూరగాయలు, పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. వేగంగా వీచిన గాలులతో భారీ వృక్షాలు విరిగిపడి జిల్లా కేంద్రం సహా పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జనగామ, బచ్చన్నపేట, నర్మెట మండలాల్లో గాలిదుమారంతో కూడిన చిన్నపాటి జల్లులు కురిశాయి. జనగామ వ్యవసాయ మార్కెట్ సహా బచ్చన్నపేట మండలం పోచన్నపేట, చిన్నరామన్‌చర్ల, బచ్చన్నపేట తదితర కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. జనగామ-సిద్ధిపేట ప్రధాన రహదారిలో శామీర్‌పేట వద్ద భారీ వృక్షం రోడ్డుపై నేలకొరగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఎంపీపీ మేకల కళింగరాజు భారీ వృక్షాన్ని జేసీబీ సాయంతో తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు.

విద్యుత్ శాఖకు భారీ నష్టం..

రెండు రోజులుగా భారీ ఈదురుగాలులు జిల్లాలో విద్యుత్ శాఖకు నష్టాన్ని మిగిల్చింది. జిల్లాలోని పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడగా వైర్లు తెగిపడ్డాయి..ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. మంగళవారం ఉదయం వీచిన గాలులతో అంతరాయం ఏర్పడిన మరో మూడు మండలాల్లో విద్యుత్ సిబ్బంది సాయంత్రం వరకు సరఫరాను పునరుద్ధరించారు. హనుమాన్‌తండలో ఏడు విద్యుత్ స్తంభాలు విరిగి 40 ఇళ్లకు సరఫరాలో అంతరాయం ఏర్పడితే సాయంత్రానికి పురుద్ధరించారు. రెండురోజులుగా పెద్ద ఎత్తున వీచిన ఈదురుగాలులకు జిల్లాలో 146 స్తంభాలు, 8 ట్రాన్స్‌ఫార్మర్లు నేలకూలాయి. దీంతో విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లిందని ట్రాన్స్‌కో జనగామ పర్యవేక్షణ ఇంజినీర్ టీ వేణుమాధవ్ తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా సర్కిల్, డివిజన్ పరిధిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, 24/7 పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు.

జనగామ శివారులో కూలిన విద్యుత్ స్తంభం

ఎలాంటి విద్యుత్ సంబంధిత సమస్యలైనా, ఎక్కడైనా విద్యుత్ లైన్లు తెగి పడినట్లు కనిపిస్తే మీ పరిధిలోని సబ్ స్టేషన్‌కు గానీ 7901628363 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సెక్షన్ల వారీగా మెన్, మెటీరియల్‌తో ఏజెన్సీలను సిద్ధంగా ఉంచామని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

12 మి.మీ వర్షపాతం నమోదు

జిల్లా వ్యాప్తంగా 12.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు. అత్యధికంగా తరిగొప్పుల మండలంలో 46.8 మి.మీ, అత్యల్పంగా పాలకుర్తి మండలం వావిలాలలో 1.3 మి.మీ నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. నర్మెటలో 41.3 మి.మీ, బచ్చన్నపేట 35.5 మి.మీ, స్టేషన్ ఘన్‌పూర్ 17.8 మి.మీ, జఫర్‌గఢ్ (కూనూరు) 16.5 మి.మీ, జనగామ 16.0 మి.మీ, లింగాలఘనపురం 15.3 మి.మీ, స్టేషన్ ఘన్‌పూర్ (తాటికొండ) 11.0 మి.మీ, జఫర్‌గఢ్ 9.8 మి.మీ, దేవరుప్పుల (కోలుకొండ) 7.5 మి.మీ, జనగామ (వడ్లకొండ) 7.0 మి.మీ, రఘునాథపల్లి 5.5 మి.మీ, బచ్చన్నపేట (పడమటి కేశవాపూర్) 4.0 మి.మీ, పాలకుర్తిలో 3.5 మి.మీ వర్షపాతం నమోదైంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **ORUGANTI MEENA, W/o. UPENDER** (New Name), previously called **TANGELLIPELLY MEENA, D/o. YAKAIAH** (Old Name), and resident of village Venktrampuram, Bayyaram Mandal, Dist.: Mahabubabad, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME

★I, **BHAIKAR LOKESHWAR RAO, S/o. RAMA RAO** (New Name), previously called **BAIKAR LOKESHWAR RAO, S/o. RAMA RAO** (Old Name), R/o. H.No. 13-2-120, Near: SSK Samaj, jyothi Colony, Mattewada, Warangal Dist.-506002, T.S., solemnly declare.

NTW-17038

★I, **BHAIKAR ESHWARI BAI** (New Name) previously called **BAIKAR ESHWARI BAI, W/o. BHAIKAR LOKESHWAR RAO** (Old Name), R/o. H.No. 13-2-120, Near: SSK Samaj, jyothi Colony, Mattewada, Warangal Dist.-506002, T.S., solemnly declare.

NTW-17039

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవ